PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 12-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 218 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083




# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. పేజి 2లో ▶

- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్ నూ రేవంత్ నివేదిక సమర్పణ




# మహిళలకు రూ.3వేలు,

## ఆరు నెలల్లో యూసీసీ అమలు

# బెంగాల్‌లో భాజపా మ్యానిఫెస్టో

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. 'సంకల్ప్ పత్ర' పేరుతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం దీన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వ 15 ఏళ్ల పాలన పశ్చిమబెంగాల్‌కు ఒక పీడకల అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం భయంతో జీవిస్తున్నారని.. వారు మార్పు కోరుకుంటున్నారని అమిత్‌షా అన్నారు. పేజి 2లో ▶



## అలా వ్యాజ్యాలు వేసే కంటే.. మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి: సుప్రీం కోర్టు



2లో..

- వృత్తిపై శ్రద్ధ పెట్టండి: వరుసగా 25 పిల్స్ దాఖలు చేసిన న్యాయవాది సచిన్ గుప్తాపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కోర్టులో వ్యాజ్యాలు వేసే కంటే ముందు తన వృత్తిపై శ్రద్ధ పెట్టాలని హితవు పలికింది.
- ముందుగా అధికారులను కలవండి: ఏదైనా సమస్య ఉన్నప్పుడు నేరుగా కోర్టుకు రాకుండా, తొలుత సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదించాలని స్పష్టం చేసింది. అక్కడ సమస్య పరిష్కారం కాకపోతేనే కోర్టును ఆశ్రయించాలని సూచించింది.

## ట్రంప్ చెప్పినా..

### లెబనాన్‌పై వెనక్కి తగ్గని ఇజ్రాయెల్!



లెబనాన్‌పై దాడులను ఆపాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజ్ఞప్తి చేసినప్పటికీ ఇజ్రాయెల్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. రెండు పట్టణాలపై ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులు జరిపాయని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని లెబనాన్ ఆరోపించింది. అందుకే హెజ్‌బొల్లా ప్రతీకార దాడులు జరిపినట్లు పేర్కొంది. అయితే, లెబనాన్‌లో దాడులు ఆపకపోతే అమెరికాతో జరిపే శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరించిన తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. పేజి 2లో ▶

## రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు.. 9.62 లక్షల ఉద్యోగాలు: పార్థసారథి



2లో..

అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.36 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం క్యాబినెట్ భేటీ జరిగింది.

# తిరోగమనంలో కాంగ్రెస్ పార్టీ

- తెలంగాణపై పట్టు కోల్పోయిన అధిష్ఠానం
- రేవంత్ చెప్పు చేతల్లో పిసిసి బందీ
- పదవుల కోసం అయితే అధికార పార్టీ వీడుతానా
- మీడియాతో జీవన్ రెడ్డి వెల్లడి



2లో..

## జగన్ అంటే బొత్సకు

### భయంతో కూడిన బాధ: పయ్యావుల



- మొసలి కన్నీరు: రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసింది వైకాపా ప్రభుత్వమేనని, ఇప్పుడు ఆ పార్టీ నేతలు సీమపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమని పయ్యావుల మండిపడ్డారు.

2లో..

## భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం..

## ప్రధానికి ఆహ్వానం



2లో..

## సమ్మక్క-సారలమ్మ వర్సిటీ, ఐఐటీ హైదరాబాద్ మధ్య ఒప్పందం

హైదరాబాద్: సమ్మక్క-సారలమ్మ గిరిజన వర్సిటీ- ఐఐటీ హైదరాబాద్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర గిరిజన వర్సిటీని తొలుత మహబూబ్‌నగర్‌లో పెట్టాలనుకున్నామని, కానీ, కేంద్రం ములుగులోనే గిరిజన వర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు.



2లో..

# మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

- అప్పుడు మూడు రాజధానులని ఎందుకు అన్నారు
- ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుకైనా పేర్చారా
- ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు
- పులివెందులకు అవి గొడ్డలి పేరు పెట్టాలి
- అమ్మ విజయమ్మకు బొత్స బహిరంగ క్షమాపణలు చెప్పాలి



2లో..

# సంపాదకీయం

## గెలవలేని యుద్ధాల్లో అమెరికాకు తీరని దాహం!

జంతువులనూ మనుషులనూ వేరుచేసేది మౌలికంగా భాషేనని మనందరమూ అనుకుంటాం. గతం, వర్తమానం, భవిష్యత్తుల గురించి ఆలోచించుకుని మంచికో చెడుకో అడుగులు వేసే సామర్థ్యం మనుషులకు మాత్రమే ఉందని ఆధునిక విజ్ఞానం మనకు నేర్పింది. ఆ సామర్థ్యాన్ని సాధ్యంచేసింది భాషేనని అనేక విధాలా నిరూపణా అయ్యింది. మన ఆలోచనలన్నీ భాష ద్వారానే సాగుతాయి. సంస్కృతిలోని మంచిచెడులూ భాష ద్వారానే వ్యక్తం అవుతాయి. మనం వాడే పదాలు, వాక్యాలు మనం ఏమిటో తెలుపుతాయి. మనం ఎంతటి క్రూరులమో, దయాపరులమో మనం వాడే భాష ద్వారానే వెల్లడవుతుంది. దీనికి ఎవరూ మినహాయింపుకాదు. అమెరికా అధ్యక్షుడైనా, ఆటవికుడైనా ఈ నియమం నుంచి తప్పించుకోలేరు. ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో సర్వనాశనం చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు చేశారు. ఎన్నడో గతించిన రాతియుగానికి మళ్లీ ఇరాన్‌ను తీసుకువెళతాననీ చాలాసార్లు భయపెట్టారు. అత్యంత ఆధునాతన దేశానికి అధ్యక్షుడైన వ్యక్తి నుంచి ఇట్లాంటి భాష ఎట్లా వచ్చింది?

గతంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కంటికి కన్ను.. పంటికి పన్ను అనే రీతిలో యుద్ధదారుణాలెన్నో చరిత్ర నిండా నమోదయ్యాయి. ఆ రక్తసిక్త, అమానవీయ చరిత్రను దాటి సమాజం చాలా ముందుకూ వచ్చింది. రాజ్యాధికారాన్ని గుప్పిట్లో పెట్టుకునే వర్గాన్నీ, దాని అదుపాజ్ఞల్లో ఉండే విశాల ప్రజానీకాన్ని వేరుచేసి చూసే విజ్ఞతనూ మనం ఎంతోకొంత సంపాదించుకున్నాం. కక్షలుంటే, ప్రతీకారాలుంటే రాజ్యాధికారాన్ని గుప్పిట్లో పెట్టుకున్న వాళ్లమీదే గురిపెట్టాలి కానీ సామాన్య ప్రజానీకాన్ని వాటికి బలిచేయకూడదనే యుద్ధనీతులను మనం అభివృద్ధి చేసుకున్నాం. అందుకే 'నాగరికతలను అంతం చేస్తాం... ఒక దేశం మొత్తాన్ని రాతియుగానికి తీసుకెళతాం' అనే ప్రకటనలను హర్షించలేని పరిస్థితిలో మనం ఉన్నాం. యూదులను సమూలంగా నాశనం చేస్తామని ఒకనాడు హిట్లర్ చేసిన ప్రకటన ఆధునిక యుగంలో క్రూరత్వానికీ, అనాగరికతకూ, అమానవీయానికీ ప్రతీకగా నిలిచిపోయింది. హిట్లర్ దృష్టిలో యూదు పెట్టుబడిదారులు తప్పుచేశారు. మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓడిపోవటానికీ, ఆ తర్వాత ఆర్థిక సంక్షోభం తలెత్తటానికీ వారే కారణమని ఆరోపించాడు. మరో ప్రపంచ యుద్ధమంటూ వస్తే యూదు జాతే దానికి కారణమవుతుందనీ అందుకది తన అస్తిత్వాన్ని మూల్యంగా చెల్లించుకోవాలని హిట్లర్ చేసిన ప్రకటన ఎంతో హేయమైందిగా ఇప్పటికీ భావిస్తాం. కారణాలు ఏవైనా హిట్లరే రెండో ప్రపంచ యుద్ధాన్ని ఆరంభించి యూదులను ఊచకోతకోశారు.

ఇరాన్ పాలకవర్గం మీద ట్రంప్‌కూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకూ కక్ష ఉండొచ్చు. తామనుకున్న రీతిలో ఇరాన్ పాలకవర్గం వ్యవహరిస్తూ ఉండకపోవచ్చు. అక్కడి మతప్రేరిత పాలనా పద్ధతులు వారిద్దరికీ నచ్చకపోవచ్చు. అక్కడి ప్రభుత్వాన్ని ఉంచాలా తుంచాలా అన్నది ఆ పాలన ఫలితాలను అనుభవించే ప్రజలే నిర్ణయించుకోవాలి. ఆ హక్కుని హరించే అధికారం మరో దేశానికి ఉండకూడదు. ఆధునిక రాజనీతి చెప్పేదీ అదే! ఇరాన్ పాలకవర్గం తమకు పాదాక్రాంతం కాకపోతే ఆ దేశ నాగరికతనే వినాశనం చేస్తామంటూ ట్రంప్ పదేపదే చేస్తోన్న హెచ్చరికలు ఆనాటి హిట్లర్ ప్రకటననే గుర్తుకు తెస్తున్నాయి. ఎవరూ తోసిపుచ్చలేని కొన్ని సహజసిద్ధ హక్కులతో ప్రజలందరూ జన్మిస్తారనీ వాటిని ఏ రాజ్యమూ ఉపేక్షించలేదనీ, కాలరాయలేదనీ చెప్పటమే పరమోద్దేశంగా అమెరికా స్వాతంత్ర్య ప్రకటనను రూపొందించారు. జీవించే హక్కు, స్వేచ్ఛగా బతికే హక్కు, సంతోషం కోసం ప్రయత్నించే హక్కు.. ప్రజలందరికీ ఉంటాయని ఘనంగా వ్యక్తంచేసిన ఆ ప్రకటన వెలుగులో ట్రంప్ వ్యాఖ్యలనూ, హెచ్చరికలనూ చూస్తే ఈనాటి అమెరికా ఏ స్థాయికి చేరుకుంటోందో స్పష్టంగానే తెలుస్తుంది.

నాగరికత అంతం గురించి ట్రంప్ నోటివెంట అంత యధాలాపంగా మాటలు రావటాన్ని భాషా ప్రయోగంలో వాచాలత్వంగానూ భావించలేం. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడూ ట్రంప్‌లాగా సొంతంగా పెట్టుకున్న ప్రసారసాధనాల్లో వాచాలత్వానికి నిదర్శనం అనిపించేలా వ్యాఖ్యలూ, విమర్శలూ చేయలేదు. కానీ ట్రంప్ వాచాలత్వాల వెనుక నిలకడలేని తనమే ఉంటుందని మనం సరిపెట్టుకోలేం. వాచాలత్వాలు, నోటిదురుసులు వెనుక శతాబ్దాల చరిత్ర దాగి ఉంటుంది. స్థానిక నాగరికతల విధ్వంసాల పునాదిపైనే అమెరికాలో యూరోపియన్ల ఆధిపత్యం మొదలైంది. భారత్‌కు సముద్రమార్గాన్ని కనుక్కోటానికి చేసిన ప్రయత్నాల్లో భాగంగా యాదృచ్ఛికంగా అమెరికా ఖండానికి చేరుకున్న యూరపు నావికులూ, సాహసగాళ్లూ అక్కడ నయానా, భయానా కాలక్రమంలో అనేక సంస్కృతులనూ, నాగరికతలనూ ధ్వంసం చేశారు. అక్కడి ప్రజలు ఎన్నడూ చూడని రోగాలనూ రొష్టులనూ వ్యాపింపచేసి నాగరికతలే

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

మొదటిపేజీ తరువాయి

కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అచిఅ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ వర్సిటీ, ఐఐటీ హైదరాబాద్ మధ్య ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

"ఈ ఏడాది ప్రధాని మోదీ గిరిజన వర్సిటీ నిర్మాణానికి భూమిపూజ చేస్తారు. రెండు కేంద్ర సంస్థలు ఈ వర్సిటీకి సహకారం అందిస్తాయి. సమ్మక్క-సారలమ్మ యూనివర్సిటీ భవిష్యత్‌లో గొప్ప అభివృద్ధి సాధిస్తుంది. గిరిజనులకు కావాల్సిన ఆధునిక సాంకేతికతను అందిస్తుంది. అబిడ్స్‌లో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేస్తున్నాం. గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రం ఎంతో కృషి చేస్తోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో కేంద్రం రూ.24వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# జగన్ అంటే బొత్సకు భయంతో కూడిన బాధ: పయ్యావుల

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రాయలసీమ పేరును వైకాపా రాజకీయం కోసమే వాడుకుందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమలోని ప్రాజెక్టును చంపేసిన వైకాపా నాయకులు.. మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమన్నారు. వైకాపా హయాంలో ఆగిన ప్రాజెక్టును తామెలా ఆపగలమని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాటలను వైకాపా నేతలు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టును ఆపింది తామేనన్న బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మాటలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాయలసీమకు ఎవరి హయాంలో ఎంత ఖర్చు చేశారో చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. మరోవైపు జగన్ నైజం చూసి.. బొత్సకు భయంతో కూడిన బాధ వచ్చిందని మంత్రి పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. బొత్స అన్న మాటలు గుర్తు చేయడం అచ్చెన్నాయుడి తప్పా అని ప్రశ్నించారు. వైఎస్ మరణం, బాబాయ్ వివేకా హత్యలో అంతిమ లబ్ధిదారు జగన్ కాదా? అని వ్యాఖ్యానించారు.

# తిరోగమనంలో కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి

మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ అనంతరం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు పీసీసీ చెప్పినట్లు సీఎం నడుచుకునేవారని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిందే పీసీసీ అమలు చేస్తోందని అన్నారు. కేసీఆర్‌తో దాదాపు 5 గంటలపాటు జీవన్‌రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన విషయంలో పీసీసీ తప్పు చేసి.. ఆ నింద ఏఐసీసీపై వేస్తోందన్నారు. నాకు 14 సార్లు బీ ఫామ్ ఇచ్చారంటే.. అది నా సమర్థతతోనే. కాంగ్రెస్ పార్టీ తిరోగమనంలో పయనిస్తోంది. కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి అని ప్రజల్లో చర్చ మొదలైంది. త్వరలో జగిత్యాలలో సభపెట్టి బీఆర్ఎస్‌లో చేరతానని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమైన టి.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని కడిగిపారేశారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని పేర్కొన్న ఆయన మోసపూరిత కాంగ్రెస్ పోవాలని, కేసీఆర్ మళ్లీ రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ తిరోగమనంలో పయనిస్తోందని జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌తో భేటీ అయిన జీవన్ రెడ్డి ఏప్రిల్ 20న పార్టీలో చేరుతున్నానని ప్రకటించారు. కొన్నాళ్లుగా పార్టీలో జరుగుతున్న పరిణామాలతో కలత చెందాను. అందుకే.. బీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌తో కలిసి పని చేయాలనుకుంటున్నా. నేను అధికార పార్టీలోకి వెళ్ళట్లేదు. రెండేళ్లలో 3 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు, ఇచ్చింది 17 వేల ఉద్యోగాలు. మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అని అన్నారు.. రెండో సంవత్సరం 1 లక్ష ఉద్యోగాలు అని అన్నారు, ఏమైంది?' అని జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. పదవుల కోసమే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలంటే తాను ఆరోజే వెళ్ళేవాడినని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు తాను బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌తో 20 ఏళ్లకుపైగా అనుబంధాన్ని తెంచుకున్న జీవన్ రెడ్డి శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. తన బృందంతో కలిసి వచ్చిన జీవన్ రెడ్డికి గులబీ బాస్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. జీవన్ రెడ్డి బృందంతో కలిసి లంచ్ చేసిన కేసీఆర్ అనంతరం.. పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్ రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సానుకూలంగా స్పందించారని సమాచారం. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎందుకు వెళ్తున్నానో మీకే తెలియాలంటూ కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు. మిగిలిన రెండున్నరేళ్లు అయినా కాంగ్రెస్ సర్కార్ బాగా పని చేయాలని తాను కోరుకుంటున్నట్లు జీవన్ రెడ్డి చెప్పారు.

# మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

మొదటిపేజీ తరువాయి



ఏపీ రాజధాని అమరావతికి జగన్ పేరుతో 'మావిగన్' సరే.. పులివెందులకు అవినాశ్ పేరుతో ' అవి గొడ్డలి' అని పెట్టాల్సిందని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎద్దేవా చేశారు. జగన్ పేరులో గన్ ఉందని, అవినాశ్ పేరులో వినాశనం ఉందన్నారు. ' ఎంతసేపూ నరకాలి.. చంపాలి.. నాశనం చేయాలి' ఇదే వైకాపా సిద్ధాంతమని మండిపడ్డారు. నిండు సభలో విజయమ్మను అవమానించినందుకు బొత్స ఎంత ఏడ్చినా తక్కువేనన్నారు. మావిగన్.. ఎంతసేపూ గన్‌లు, గొడ్డల్లేనా? ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదిక కూల్చారు. ఇప్పుడు అమరావతి వద్దట.. మావిగన్ పెడతారట. పులివెందుల పేరు బదులు 'అవి గొడ్డలి' అని పెట్టండి. మావిగన్ అద్భుత ఆలోచనైతే.. ఐదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు అమలు చేయలేదు. మావిగన్‌కు తక్కువ ఖర్చు అయితే.. మూడు రాజధానులు ఎందుకన్నారు? జగన్ ఐదేళ్లు నిద్రపోయారా? మావిగన్ మీద మా వైఖరి అడుగుతున్నారు. ఎవరైనా జోక్ వింటే బిగ్గరగా నవ్వుతారు.. మా నవ్వే 'మావిగన్' మీదున్న అర్థం. అమరావతిపై కాంగ్రెస్ వైఖరి ఇప్పటికే స్పష్టంగా చెప్పాం. పార్లమెంట్‌లోనూ మద్దతిచ్చాం. అమరావతి కట్టడం కేంద్రం బాధ్యత అని చెప్పాం. విభజన హామీలు నెరవేర్చాలని చెప్పాం. అమరావతికి పూర్తి మద్దతిస్తున్నాం. నన్ను కూటమికి దత్తపుత్రిక అంటున్నారు. పచ్చకామెర్లు వచ్చినవాడికి లోకమంతా పచ్చగా ఉంటుందట. జగన్ మాత్రం భాజపాకి దత్తపుత్రుడు. ఆయన మోదీతో అక్రమ పొత్తు పెట్టుకున్నారు. వీళ్లు అలా చేశారు కాబట్టి.. అందరూ అలాగే ఉంటారనుకోవడం పొరపాటు. మేం వైఎస్సార్ ఐడియాలజీకి నిజమైన వారసులం. వైఎస్సార్ పేరు వాడుకునే హక్కు ఎవరికీ లేదు. ప్రజల పక్షాన పోరాటం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. తన కన్నతల్లి వైఎస్ విజయమ్మకు శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గతంలో నిండు అసెంబ్లీలో తన తల్లి వైఎస్ విజయమ్మను బొత్స సత్యనారాయణ అవమానించారని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని నాడు చులకన చేసి మాట్లాడి.. విజయమ్మను నిండు సభలో ఆయన కంటతడి పెట్టించారని చెప్పారు. ఆ తర్వాత విజయమ్మ ఇంటికి వచ్చి చాలా బాధపడ్డారని వైఎస్ షర్మిల గుర్తు చేసుకున్నారు. అమ్మను ఇంతగా బాధపెట్టిన బొత్స సత్యనారాయణకు ఇలా జరగాల్సిందేనని పేర్కొన్నారు. నిండు సభలో విజయమ్మను అవమానించినందుకు బొత్స ఎంత ఏడ్చినా తక్కువే అని అన్నారు. శుక్రవారం అనంతపురంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని కోరుతూ సీపీఐ పాదయాత్ర చేపట్టింది. ఈ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ పాదయాత్రలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పాల్గొన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతో ఏనాడూ అక్రమ పొత్తు పెట్టుకునే పరిస్థితి తమకు లేదని కుండ బద్దలు కొట్టారు. తమది కాంగ్రెస్ పార్టీ అని.. ఇది వైఎస్ఆర్ లెగసీతో ఉన్న పార్టీ అని గుర్తు చేశారు. వైఎస్ఆర్ ఐడియాలజీతోపాటు ఆయన లెగసీని తాము మోస్తున్నామన్నారు. మీలాగ మత పిచ్చి బీజేపీకి మద్దతు ఇస్తున్న వాళ్లం తాము కాదని చెప్పారు. వైఎస్ఆర్ ఐడియాలజీకి నిజమైన వారసులం తామేనని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

# రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు.. 9.62 లక్షల ఉద్యోగాలు: పార్థసారథి

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు.

విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం.

సత్యసాయి జిల్లాలో ఔట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్టింగ్ (ఓశాట్) సౌకర్యం.

సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాల కేటాయింపు

ఏపీఐఐసీ, టీసీఎస్ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం

ఏపీఐఐసీ, రహేజా కార్ప్ సంస్థ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం

# భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం.. ప్రధానికి ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి

అమరావతి: విజయనగరం జిల్లాలో నూతనంగా నిర్మించిన భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ప్రధాని మోదీకి ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికినట్లు సమాచారం. జులై 5 లేదా 8, ఆగస్టు 17 లేదా 19 తేదీల్లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి సమయం ఇవ్వాలని ప్రధానికి విజ్ఞప్తి చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. విమానాశ్రయ నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలని జీఎంఆర్ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు తెలుస్తోంది. జూన్ 30 లోపు అన్ని పనులు పూర్తి చేయాలని ఇప్పటికే కేంద్రం నుంచి ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం.

మరోవైపు ఆనందపురం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ అలైన్‌మెంట్ ఖరారు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. రానున్న 45 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేయనున్నట్లు సమాచారం. భోగాపురం విమానాశ్రయ అనుసంధానం కోసం విశాఖ నుంచి డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌కు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. గతంలో మెట్రో కోసం రూపొందించిన డీపీఆర్‌లో సవరణలు చేసి.. కేంద్రానికి రైట్స్ సంస్థ పంపినట్లు సమాచారం. విమానాశ్రయ అనుసంధాన రోడ్లకు అవసరమైన రక్షణ, అటవీ వన్యప్రాణి శాఖల నుంచి అనుమతుల కోసం ప్రతిపాదనలను రాష్ట్రం ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపింది. బీచ్ రోడ్డును 16వ జాతీయ రహదారికి లింక్ చేసేందుకు అలైన్‌మెంట్ పూర్తి కావడంతో అధికారులు డీపీఆర్‌పై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇమిగ్రేషన్ చెక్ పోస్టు ఏర్పాటుకు అవసరమైన ఇమిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. బోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు ' ఏవియేషన్ గేట్‌వే'గా నిలుస్తుందని అధికారులు చెబుతున్నారు.

# మహిళలకు రూ.3వేలు, ఆరు నెలల్లో యూసీసీ అమలు: బెంగాల్‌లో భాజపా మ్యానిఫెస్టో

మొదటిపేజీ తరువాయి

తాము అధికారంలోకి వచ్చాక బెంగాల్‌లోని అన్నివర్గాలను నిరాశ నుంచి బయటపడేస్తామన్నారు. పంట నష్టాల కారణంగా సతమతమవుతున్న రైతులు, నిరుద్యోగ యువత, భయంతో జీవిస్తున్న మహిళలకు కొత్త దారి చూపిస్తామన్నారు. కాగా.. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

**మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు..**

గోవుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు

బెంగాల్‌లో చొరబాటుదారులపై జీరో టోలరెన్స్

ఆరు నెలల్లో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలు

ఉద్యోగులకు 7వ వేతన సంఘం అమలు

ఐదేళ్లలో కోటి కొత్త ఉద్యోగాలు

స్వయంఉపాధి అవకాశాలు

నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు

మహిళలకు ప్రతినెలా రూ.3వేలు ఆర్థిక సాయం

మహిళల కోసం ప్రత్యేక పోలీస్ బెటాలియన్లు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

# అలా వ్యాజ్యాలు వేసే కంటే.. మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి: సుప్రీం కోర్టు

మొదటిపేజీ తరువాయి

దేశంలోని పలు అంశాలపై 25 ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన ఓ న్యాయవాదిపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. కోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేయడం కంటే తొలుత సంబంధిత అధికారులను సంప్రదించాలని సర్వోన్నత న్యాయస్థానం పిటిషనర్‌కు సలహా ఇచ్చింది.

"మీరు మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి. కోర్టులో పిల్ దాఖలు చేయడానికంటే ముందే సంబంధిత అధికారులను సంప్రదించండి. పిల్ వేయదలచుకున్న పిటిషనర్‌కు అవి ఎలా పరిష్కారించాలో అంచనా వేయగలిగే శక్తి కూడా ఉండాలి. ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అప్పుడు కోర్టును ఆశ్రయించాలి" అని పిటిషనర్ సచిన్ గుప్తాకు ధర్మాసనం సూచించింది. విచారణ చేయాల్సి ఉన్న వ్యాజ్యాలను ఉపసంహరించుకొనేందుకు పిటిషనర్‌కు అనుమతినిచ్చింది.

స్నానానికి వాడే సబ్బులో బ్యాక్టీరియాను మాత్రమే చంపే రసాయనాలు వాడాలని, శరీరానికి హాని కలిగించేవి వాడొద్దంటూ ఆదేశాలు జారీచేయాలని కోరడంతో పాటు పలు అంశాలపై సచిన్ గుప్తా వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటి విచారణ నేపథ్యంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ "ఇవన్నీ మీరు అర్ధరాత్రి నిద్రలో లేచి రాశారా?" అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పిటిషనర్ దాఖలు చేసిన మరో ఐదు అనవసర పిల్స్‌ని సైతం కొట్టి వేశారు. నిజంగా ప్రజలకు ఉపయోగపడే అంశాలపై వ్యాజ్యాలు వేసినప్పుడు వాటి పరిష్కారానికి సుప్రీంకోర్టు ముందు ఉంటుందని ఈ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు.

# ట్రంప్ చెప్పినా.. లెబనాన్‌పై వెనక్కి తగ్గని ఇజ్రాయెల్!

మొదటిపేజీ తరువాయి

ఇజ్రాయెల్‌లోని మిస్గావ్ ఆమ్ ప్రాంతంలో రాకెట్ దాడులు చేశామని, తమ ప్రజలను రక్షించుకోవడంలో భాగంగానే ఈ ప్రతీకార చర్యలకు దిగినట్లు హెజ్‌బొల్లా ఓ ప్రకటనలో పేర్కొంది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పదే పదే ఉల్లంఘిస్తోన్న ఇజ్రాయెల్.. లెబనాన్ గ్రామాలపై దాడులు చేస్తుండటం వల్లే తాము ఈ విధంగా ప్రతిస్పందించాల్సి వస్తోందని తెలిపింది. మరోవైపు, రెండు వారాల పాటు కాల్పుల విరమణకు సంబంధించి అమెరికాతో జరిగే చర్చల్లో లెబనాన్ అంశం కూడా ఉందని ఇరాన్ చెబుతోంది. అయినప్పటికీ, ఇజ్రాయెల్ భారీ స్థాయిలో దాడులు జరుపుతోంది. ఇటీవల కేవలం పది నిమిషాల్లోనే 100 లక్ష్యాలపై దాడులు చేసినట్లు సమాచారం.

**మాజీ విదేశాంగ మంత్రి మృతి**

ఇరాన్‌లో ఇటీవల జరిగిన వైమానిక దాడుల్లో గాయపడిన ఆ దేశ మాజీ విదేశాంగశాఖ మంత్రి కమాల్ ఖరాజీ మృతి చెందినట్లు టెహ్రాన్ మీడియా పేర్కొంది. ఇరాన్ సంస్కరణవాది, అధ్యక్షుడు మొహమ్మద్ ఖతామీ హయాంలో ఖరాజీ విదేశాంగ మంత్రిగా.. సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీకి విదేశీ వ్యవహారాల సలహాదారుడిగా పనిచేశారు. అణుబాంబు తయారు చేసే సాంకేతిక సామర్థ్యం ఇరాన్‌కు ఉందంటూ 2022లో సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే, దీన్ని రూపొందించడంపై ఇరాన్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని అప్పట్లో ఆయన పేర్కొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీని విస్తరించాలి.

డాక్టర్ కళ్యాణ్ నాయక్.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మద్దూరు మండల కేంద్రంలో జరిగిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ 2026 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ నాయక్ మాట్లాడుతూ బిజెపిని సంస్థగతంగా మద్దూరు మండలంలో ప్రతి బూతుకు విస్తరించాలని బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఎండగడుతూ ఎమ్మార్వో ఎంపీడీవో ఆఫీసుల ముందు ధర్నాలు చేపట్టాలని ప్రజా సమస్యల పైన వీధి పోరాటాలు చేయాలని రేపు రాబోవు స్థానిక ఎన్నికల్లో మద్దూరు మండలం పైన బిజెపి జెండా ఎగర వేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా ఈ యొక్క



కార్యక్రమానికి అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు భారతీయ జనతా పార్టీలో గుర్తింపు ఉంటుందని సాధారణ కార్యకర్త కూడా రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో ఎదిగే అవకాశం భారతీయ జనతా పార్టీలో మాత్రమే ఉంటుందని కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని గడపగడపకు బిజెపి చేస్తున్న కార్యక్రమాలను వివరించాలని స్థానిక సమస్యల పైన నిత్యం పోరాటం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మోకు ఉదయ రెడ్డి ప్రశిక్షణ అభియాన్ మండల కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మహేందర్ రెడ్డి రేబర్తి సర్పంచ్ నీరటి శ్రీనివాస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ రాపాక బుచ్చి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు బొంగోని బాలు ఉప సర్పంచ్ బియ్య రమేష్,కూరెళ్ల కిరణ్,మండల నాయకులు మేక సుదర్మ, నారదాసు రాజు, సందీప్, కృష్ణా రెడ్డి,కుంభం రవీందర్ రెడ్డి,వార్డ్ మెంబర్స్ సంపత్, బస్వారాజు స్వామి, అల్దా శ్రీకాంత్, భీష్మచారీ సీనియర్ నాయకులు వీరన్న, బొల్లు రాజు, బోడపట్ల వినయ్ కుమార్ ఇంకా అన్ని గ్రామాలనుండి బూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి శనివారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం స్వాతంత్ర పోరాటంలో,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధుడు కొంగరి నారాయణ తన జీవితకాలమంతా పేద ప్రజల విముక్తి కోసం సమ సమాజం రావాలని ప్రజలంతా శాంతి సౌభాగ్యాలతో జీవించాలని దున్నేవానికే భూమి కావాలని పోరాడిన మహనీయుడు కొంగరి నారాయణ ఈ ముస్త్యాల గ్రామం వరకే కాకుండా చుట్టుముట్టు నల్లగొండ పార్లమెంటు పరిధి గ్రామాలలో మంచి పేరున్న కొంగరి నారాయణ పేరున ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన విజ్ఞాన సేవా సంఘం సభ్యులందరినీ అభినందిస్తు ఇలాంటి సేవా దృక్పథం గల అనేక కార్యక్రమాలను ముందు ముందు కొనసాగించాలని కోరుతూ నేటి సమాజంలో సేవా దృక్పథాన్ని బలపడే విధంగా నిలవాలని కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘానికి గ్రామస్తులు చేయూతనివ్వాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు చెరుకు నాగేశ్వర్, కొంగరి వెంకటస్వామి, పేడుతల ఎల్లారెడ్డి, గ్రామ ప్రముఖులు మిన్నాలపురం వరేష్, ఎలికట్ట శ్రీనివాస్, కొంగరి రవి,బీర్కూరి రవీందర్, రేపాక పెద్ద నరసింహులు, అర్కాల సూర్యనారాయణ, ఎలుకట్టే నరసింహులు మరియు సిపిఎం నాయకులు కొంగరి వెంకట మావో రాళ్ల బండి నాగరాజు, బండ



కింది అరుణ్ కుమార్, పోలోజు శ్రీహరి, తుప్పతిరాజు, రాళ్ల బండి భాస్కర్, రేపాక కుమార్, గుండ్రా రవీందర్, యాడారం బ్రహ్మయ్య, చింత కింది దానయ్య, కొంగరి చంద్రమజుందార్, కర్రె సత్తయ్య కొంగరి కృష్ణమూర్తి, తరిగొప్పుల సహదేవులు, తరిగొప్పుల యాదయ్య, చరణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ సి యు మరియు డి సి సి ప్రారంభించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పేరుమాళ్ ఐపీఎస్.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 11సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ

సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 10 పడకల 'మత్తు పదార్థాల విముక్తి చికిత్స కేంద్రం' ప్రారంభించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్,ఐపిఎస్. యువతను వ్యసనాల బారి నుండి రక్షించి, వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 10 పడకల మత్తు పదార్థాల విముక్తి చికిత్స కేంద్రం మరియు డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ సెంటర్ను శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్, ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రస్తుతం పెరుగుతున్న మద్యం, మాదకద్రవ్యాల వ్యసనాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలకు బానిసలైన యువతను ఆ వ్యసనం నుండి బయటపడేసి, వారి



భవిష్యత్తును బంగారుమయంగా మార్చేందుకు ఈ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. వ్యసనపరులు తిరిగి సాధారణ జీవితం గడపడానికి అవసరమైన వైద్య చికిత్సతో పాటు, నిపుణులైన కౌన్సెలర్ల ద్వారా మానసిక స్థైర్యాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. చికిత్స పొందిన వ్యక్తులు తిరిగి సమాజంలో ఉత్పాదక శక్తిగా ఎదిగి, తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత అధికారులు ఈ కేంద్రాల గురించి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆమె కోరారు. మత్తు రహిత జిల్లాగా సిద్దిపేటను తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సిపి పిలుపునిచ్చారు.


ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ శాంతి, సురేష్ బాబు, వైద్యులు, మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వీరుల మరణం చైతన్యమై వెలగొందుతది అనేది ఖచ్చితంగా నిజమే.

మేకర్తి దినపత్రిక ఏప్రిల్ 11సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

మా గ్రామ దళిత బహుజన పీడిత ప్రజల విప్లవ నాయకుడు ..కామ్రేడ్ .అషిత కేశ ఖంభల్ (బోయ కుమార స్వామి) అమరుడైన రోజు ఈరోజు...10-04-2000...26వ వర్ధంతి ...సందర్భంగా జోహార్లు జోహార్లు ..ఖంభలన్నకు జోహార్లు .చిన్న నాటి నుండే అనిచి వేత అన్యాయాన్ని సహించలేక పోయాడు. ఆదిపత్యకుల వర్గ దోపిడి దారులకు వ్యతిరేకంగా విద్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడిగా, మాకు ముందుండి నడిపించిన మహా పోరాటా నాయకుడు..కామ్రేడ్ ఖంభలన్నకు మా విప్లవ జోహార్లు .ఉమ్మడి మెదక్ జిల్లాలో కామ్రేడ్."పాండ్యగా""" విప్లవ నాయకుడిగా ప్రజలను చైతన్యవంతం చేసాడు...ఆచైతన్యమే నేడు మాఊరి చైతన్యమైంది.భూంపల్లి గ్రామ పంచాయతి వద్ద అక్రమాలు సహంచలేక మంత్రని నిలదీసి కడిగి పారేసి, ప్రజలకు దిక్సూచి గా మిగిలాడు. వీరుల మరణం చైతన్యమై వెలగొందుతది అనేది ఖచ్చితంగా నిజమే.కా" మారోజు వీరన్న పిలుపుతో వరంగల్, ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాల నాయకుడిగా కుల-వర్గ పోరాట పంథాను తన బుజాల కెత్తుకొని సాయుధ పోరాటాన్ని నడిపించాడు.... ఆ నాయకుడికి విప్లవ జోహార్లు .ఈదేశంలో మనువాద బ్రాహ్మణీయ కులవ్యవస్థ ఉన్నన్ని రోజులు ఏ పోరాటమైన చీలిపోతుందన్న కా.వీరన్న ఆలోచనతో ఈ దేశ నిర్దిష్ట పరిస్థితులకు అనుగునంగా ఇండియా సిద్దాంతంను తయారు చేసుకొవాలని ప్రజలకు పిలుపును ఇచ్చి దానికి అనుకూలంగా కుల-వర్గ పోరాట పంథాయే నిజమైనదిగా ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ (దళత బహుజన శ్రామిక విముక్తి) ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించి అమలు పరిచి చూపించాడు.ఆక్రమంలోనే పినపాక అడవిలో ఎండాకాలం కావడంతో తీవ్ర జ్వరంతో ఉన్న ఖంభల్ దళాన్ని చుట్టూ







ముట్టి కాల్చి చంపేషారు.... మీ మరణం నేడు చైతన్యమై వెలుగొందుతుంది.ఖంభల్, నవీన్, జ్యోతి, తాటకీలకు మరియు అమరులకు.మరొక్క సారి మా విప్లవ జోహార్లు .సాటి మనిషికి కష్టమొచ్చిందంటే పలకరించడానికొ, కనిసం చూడడానికో, కాస్త ఓదార్పునివ్వడానికొ, నాలుగు కన్నీటీ బొట్లు రాల్చాడానికొ మనకు సమయం దొరకని ఈ రోజుల్లో పేదల పక్షాన నిలబడి కొట్లాడిండు, జీవితమంతా ప్రజలకోసమే ఉద్యమమై నడిసిండు, ఏం కులంలో పుట్టినా కూడా మనుషులందరూ సమానమేనని నినదించిండు, అట్టడగు వర్గాలకు న్యాయం దక్కాలని గొత్తెత్తినందుకు రాజ్యం కాల్పుల్లో చనిపోయి అమరుడైనాడు. వీరుడు కంభాలన్నకు విప్లవ జోహార్లు రాజు లెనిన్..

# విద్యార్థులకు భరోసా - తల్లిదండ్రులకు సూచనలు

మేకార్థి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి ఏప్రిల్ 11



రేపు విడుదలయ్యే ఇంటర్మీడియట్ ఫలితాల సందర్భంగా ముందుగా విద్యార్థులందరికీ శుభాకాంక్షలు. అయితే, ఫలితం ఎలా ఉన్నా సరే, విద్యార్థులకు మన ధైర్యం చాలా అవసరం.మనం గుర్తుంచుకోవాల్సిన ముఖ్య విషయాలు:మార్కులు జీవితాన్ని నిర్ణయించలేవు: పరీక్షలో వచ్చే గ్రేడ్లు కేవలం ఒక మెట్టు మాత్రమే, అవి విద్యార్థి సంపూర్ణ మేధస్సుకో లేదా భవిష్యత్తుకో కొలమానం కాదు.పోలికలు వద్దు: ప్రక్క ఇంటి వారితోనో, స్నేహితులతోనో పోల్చి వారి మనోధైర్యాన్ని దెబ్బతీయకండి. ఇది వారిలో ఆత్మన్యూనతా భావాన్ని పెంచుతుంది.ఓటమి శాశ్వతం కాదు: ఫెయిల్ అయిన విద్యార్థులను నిందించకుండా, సప్లిమెంటరీ లేదా రీవాల్యుయేషన్ వంటి తదుపరి అవకాశాల గురించి వివరించి ప్రణాళిక వేయాలి.నేనున్నాను అనే నమ్మకం: "ఏం పర్లేదు, ఈసారి కాకపోతే వచ్చేసారి గెలుస్తాం" అనే మాట ఒక ప్రాణాన్ని నిలబెడుతుంది. మీ ప్రేమ, అండ వారికి ఎప్పుడూ ఉంటాయని భరోసా ఇవ్వండి."జీవితం ఒక నిరంతర ప్రయాణం. ఒక పరీక్షలో మార్కులు తక్కువ వచ్చాయని ప్రయాణాన్ని ఆపేయకూడదు. వైఫల్యం గెలుపుకు తొలి మెట్టు మాత్రమే." అని గుర్తించాలి యాచారేణి కనకయ్య జీవశాస్త్ర ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్పడగ సిద్దిపేట జిల్లా

# నేటి తరానికి జ్యోతిరావు పూలే ఆదర్శం

**చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ ఆధ్వర్యంలో పూలేకు నివాళులు**

మేకార్థి దినపత్రిక

చేర్యాల : సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గాన్ని సాధించేంతవరకు పోరాడుదామని చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ కన్వీనర్ కాటం సంజీవయ్య పిలుపునిచ్చారు. పూలే జయంతిని పురస్కరించుకుని శనివారం చేర్యాల పట్టణంలోని అంగడి బజారులో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం కోసం దేశ చరిత్రలో మొట్టమొదట ప్రజలు నీరాజనాలు అందుకున్న మహోన్నతమైన వ్యక్తి జ్యోతిబాపూలే అని కొనియాడారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంటరానితనానికి విముక్తి కల్పించి పీడిత వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్యనే ప్రధానమని ఎంతో మందిని చైతన్యం చేసి తీర్చిదిద్దారని అన్నారు. బాల్య వివాహాలు అరికట్టడం కోసం సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, అందె అశోక్, అందె బీరయ్య, అందె నాని బాబు, బుట్టి భిక్షపతి, సుద్దాల లక్ష్మణ్,గద్దల మహేందర్, ఈరి భూమయ్య, నంగి కనకయ్య, పచ్చిమడ్ల వెంకటయ్య, మల్లిగారి నర్సింహులు, కర్రోళ్ల నవజీవన్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి జ్యోతిరావు పూలే ఆదర్శం

**- చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ ఆధ్వర్యంలో పూలేకు నివాళులు.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గాన్ని సాధించేంతవరకు పోరాడుదామని చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ కన్వీనర్ కాటం సంజీవయ్య పిలుపునిచ్చారు. పూలే జయంతిని పురస్కరించుకుని శనివారం చేర్యాల పట్టణంలోని అంగడి బజారులో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం కోసం దేశ చరిత్రలో మొట్టమొదట ప్రజలు నీరాజనాలు అందుకున్న మహోన్నతమైన వ్యక్తి జ్యోతిబాపూలే అని కొనియాడారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంటరానితనానికి విముక్తి కల్పించి పీడిత వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్యనే ప్రధానమని ఎంతో మందిని చైతన్యం చేసి తీర్చిదిద్దారని అన్నారు. బాల్య వివాహాలు అరికట్టడం కోసం సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, అందె అశోక్, అందె బీరయ్య, అందె నాని బాబు, బుట్టి భిక్షపతి, సుద్దాల లక్ష్మణ్,గద్దల మహేందర్, ఈరి భూమయ్య, నంగి కనకయ్య, పచ్చిమడ్ల వెంకటయ్య, మల్లిగారి నర్సింహులు, కర్రోళ్ల నవజీవన్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్విని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 11 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ముస్తఫానగర్ గ్రామంలో శనివారం ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ వారి సౌజన్యంతో డాక్టర్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో ఉచితంగా 40 మందికి కంటి పరీక్షలు చేసి వారికి అవసరాన్ని బట్టి వారికి ఉచితంగా మందులు అద్దాలు ఇవ్వడమైనది ఇవే కాక మరియు అవసరం ఉన్న వాళ్లకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో కంటి డాక్టర్ నవనీత్ మరియు సతీష్ అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షుడు బండ రమేష్ గ్రామ ప్రజలుపాల్గొన్నారు



# సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారికీ భూంపల్లి లో ఘనంగా నివాళులు అర్పించారు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 11 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో భూంపల్లి గ్రామంలో సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే గణనివాలులు అందరికీ బహుజన ఉద్యమ వందనాలు.ఈరోజు మనం ఒక మహోన్నత వ్యక్తి, సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారి విగ్రహం సాక్షిగా ఇక్కడ సమావేశమయ్యాము. పూలే గారు కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక గొప్ప ఆలోచనా విధానం.అప్పట్లో అణగారిన వర్గాలకు, మహిళలకు అక్షరం అందని ద్రాక్షగా ఉన్న రోజుల్లో.. 'విద్య లేకపోతే జ్ఞానం ఉండదు, జ్ఞానం లేకపోతే ప్రగతి ఉండదు' అని గొంతెత్తిన మొదటి వ్యక్తి ఆయన. తన భార్య సావిత్రిబాయి పూలే గారిని విద్యావంతురాలిని చేసి, ఆమె ద్వారా సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప సంస్కర్త.కుల వివక్షకు వ్యతిరేకంగా, మానవ హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఆయన స్థాపించిన 'సత్యశోధక్ సమాజ్' నేటికీ మనకు దిశానిర్దేశం చేస్తూనే ఉంది. మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి ఏమిటంటే.. ఆయన ఆశించిన విద్యావంతమైన, సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే.జై భీమ్.. జై పూలే..ఈ కార్యక్రమంలో భూంపల్లి గ్రామ సర్పంచ్, గ్రామ పరిపాలన సభ్యులు, బోయ శ్రీనివాస్, మధు భూంపల్లి అధికార ప్రతినిధి బ్లూ ఇండియా పార్టీ, రాజు లెనిన్, బొల్లు స్వామి, క్రిష్ణహరి, శివకుమార్, రావణ్, మరియు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిబా పూలే 199 వ జయంతి వేడుకలు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 11 ప్రతినిధి

మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను, ఆధర్శాలను,సిద్ధాంతాలను ప్రభుత్వాలు చిత్త శుద్ధితో కొనసాగించాలి! జ్యోతిబా పూలే కలలు నిజం కావాలంటే బీసీ జనాభన హక్కులను,ఆత్మ గౌరవాన్ని,సంక్షేమాన్ని ప్రభుత్వాలు కల్పించాలి! కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ బిల్లులను,చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్లను,మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటాను పార్లమెంట్లో ఆమోదించాలి! జనగణనలో బీసీ కులగణన చేపట్టాలి! కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి! పొలాస నరేందర్ ఇంచార్జ్ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం అట్టడుగు,బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి వేడుకలు బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ పొలాస నరేందర్ ఆధ్వర్యంలో వేములవాడ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిబా పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల సందర్భంగా బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్ మాట్లాడుతూ, జ్యోతిబా పూలే గారు అట్టడుగు, బడుగు బలహీనవర్గాల వారు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా,రాజకీయంగా తదితర అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఎంతో శ్రమించారని,అహర్నిశలు కృషి చేశారని,ముఖ్యంగా విద్య చాల విలువైనదని,విద్య వజ్రాయుధం లాంటిదని,విద్య నేర్చుకుంటే వారి భవిష్యత్తుకి బంగారు బాట వేస్తుందని మహాత్మా జ్యోతిబా పూలే భావించి తన స్వంత ఖర్చులతో కొన్ని బడులను కట్టించి నిరు పేదలకు విద్య నేర్పించారని, తన సతీమణి సావిత్రీ బాయి పూలే గారిని సైతం బడికి పంపించి గొప్ప విధ్యావంతురాలిని చేసి మహిళల్లో ఎంతో చైతన్యం తీసుకువచ్చారని,సావిత్రి బాయి పూలే భారత దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా,ఎంతో మంది మహిళలను విద్యా వంతులుగా తీర్చి దిద్దిన ఘనత సావిత్రి బాయి పూలే గారికి దక్కిందని రాష్ట్ర బీసీ నేత పొలాస నరేందర్ అన్నారు.మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలు, ఆదర్శాలు, సిద్ధాంతాలు, ఆయన బీసీల పట్ల కన్న కలలు నిజం కావాలంటే ప్రభుత్వాలు బీసీ జనాభన వారికి హక్కులను,సంక్షేమాన్ని,ఆత్మ గౌరవాన్ని కల్పించాలని, బీసీల పట్ల చిత్త శుద్ధితో వ్యవహరించాలని,రాష్ట్రంలో జనాభా ధామాషన బీసీ సంక్షేమముకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని,రాజకీయంగా మంత్రి వర్గంలో,నామినేటెడ్ పదవుల్లో పార్టీ పదవుల్లో సరియైన ప్రాధాన్యత కల్పించాలని,కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లులను,చట్ట సభల్లో బీసీలకు జనాభ దామాషాన రిజర్వేషన్లను,మహిళలకు చట్ట సభల్లో కేటాయించనున్న 33 శాతం రిజర్వేషన్లలో సబ్ కోటా ప్రకారం 16 న్నర శాతం రిజర్వేషన్లను చట్ట సభల్లో



బీసీ మహిళలకు కల్పిస్తూ ఆమోదించాలని, దేశ వ్యాప్తంగా కేంద్రం చేపట్టుచున్న జనగణనలో కులగణన చేపట్టి బీసీ కుటుంబాలను లెక్కించాలనీ,కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వంను పొలాస నరేందర్ కోరారు.జయంతి వేడుకల్లో బీసీ సాధికారిత సంఘం పట్టణ అధ్యక్షులు తూపుకారి సత్తయ్య,ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్,జిల్లా బీసీ నేతలు ఉయ్యాల భూమయ్య గౌడ్,బుర్ర దశ గౌడ్, పిన్నింటి హన్మాండ్లు,మల్లారం లింగంపల్లి దేవయ్య,చింతల కోటి రామస్వామి గౌడ్,కనపర్తి సుధాకర్,కోరుధాల తిరుపతి,కుంభం రవీందర్,చేను హీలపతి,ముద్రకోల లింబాద్రి,ముద్రకోలగణేష్,ముద్రకోల నర్సయ్య,కత్రోజు ప్రభాకర్, ఆర్ఎంపీ డాక్టర్ రామస్వామి,ఓన్నారపు దేవయ్య, తూం రాజు,ధండ్ల జంపయ్య,ఉడుతల లింగయ్య, గోగి కారి రాజు,వలిగేటి శంకర్, అద్దెంకి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే విద్యుత్ అధికారులు

**– ప్రజా బాట కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం: ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 11 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజల వద్దకే విద్యుత్ అధికారులు వెళ్లి వారి విద్యుత్ సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో అర్థం చేసుకుని తక్షణ పరిష్కారం అందించేందుకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. శనివారం ఎల్లారెడ్డి పేట సెక్షన్ లోని దుమాల గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఎన్ . అంజయ్యతో కలసి హాజరై రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా




ఎస్ఈ మాట్లాడుతూ గ్రామంలోని రైతుల సమస్యలను విన్నారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు . అలాగే రైతులకు యూనిఫైడ్ సర్వీస్ లైన్ ఛార్జీలు (ఖూాజ)గురించి ఇతర 17 జిల్లాల మాదిరిగానే సిరిసిల్లలో కూడా ఖూాజ విధానాన్ని అమలు చేస్తున్నామని , దీనివల్ల సర్వీస్ కనెక్షన్ ఛార్జీలు సరళతరం చేయబడ్డాయని చెప్పారు . గతంలో వినియోగదారులు చెల్లించే ?20,000 నుండి ?60,000 వరకు ఉన్న ా=జ ఛార్జీలను రద్దు చేశామని, వ్యవసాయ కనెక్షన్ల కోసం కేవలం కిలోవాట్కు ?1,000 మాత్రమే చెల్లించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసుకునే అవకాశం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తమ పెల్లిరోజు పురస్కరించుకొని వారి ఇంటి ఆవరణలో మొక్క నాటిన బోయినిపల్లి మండల మాజీ సర్పంచ్ గుంటి లతశ్రీ శంకర్ మరియు బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దంపతులు.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని తమ పెల్లిరోజు పురస్కరించుకొని వారి ఇంటి ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరి మొక్క నాటిన మాజీ సర్పంచ్ గుంటి లతశ్రీ శంకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పెల్లి రోజు సందర్భంగా మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా కోట్లాది మొక్కలు నటించి మొన్ననే వరల్డ్ గ్రీన్ అవర్డ్ ప్రకటించారు కాబట్టే భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మండల అధ్యక్షుడు మెదుధుల మల్లేశం, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్కెనపల్లి కర్ణాకర్, కన్నం సాగర్, బోయిని రాజు, గురజాల కోటి, తొంటి మధు, సిద్దు, మనోహర్, మధు, మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**– వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు**

మే కార్తి దినపత్రిక ఏప్రిల్ 11 వేములవాడ

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద దేశ తొలి సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్మ ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు విద్యను అందించేందుకు ఆయన చేసిన ఉద్యమాలు సమాజంలో మార్పుకు దారితీశాయని, మహిళల విద్య కోసం ఆయన ప్రారంభించిన పాఠశాలలు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని నాయకులు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన సమానత్వ మార్గంలో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్మ ఆనంద్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నీరేటి శ్రీనివాస్, మైలారం రాము, సంటి ఏసుదాసు, మెట్ట దేవానంద్, ఆవునూరు ప్రభాకర్, ఎలుగందుల బిక్షపతి, గసికంటి ప్రభాకర్,




ఎరెల్లి నారాయణ, గుండ థామస్, గుడిసె మనోజ్ కుమార్, మూలే కిషోర్, జింక శ్రీధర్, శేఖర్ సేనాపతి, గుండేటి రాజు, గుడిసె అరుణ్ కుమార్, చంద్రగిరి ప్రశాంత్, దోమకొండ మహేందర్, జింక రవి మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే 199వ జయంతి ఉత్సవాలు

**– ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్ష హన్మాండ్లు**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 11 గంభీరావుపేట మండల రిపోర్టర్



అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని అతని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాల్సిన సమయం ఆసన్నమైనదని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్శ హన్మాండ్లు అన్నారు, శనివారం రోజున గోరంటాల గ్రామంలో గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాత్ర బోయిన లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత నిర్వహించిన జ్యోతిబాపూలే 199వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్ష హన్మాండ్లు హాజరయ్యారు,జ్యోతి భా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ,అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు, ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ భారతదేశ తొలి సంఘసంస్కర్త సామాజిక న్యాయ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు, రెండు వందల సంవత్సరాల క్రితమే సమాజంలోని అసమానతల పైన, కుల వివక్షత పైన సమసమాజ స్థాపన కొరకు పోరాడి అనేక త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర మహాత్మ జ్యోతిబాపూలే కే దక్కుతున్నదని పర్ష హన్మాండ్లు అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, గోరంటాల గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారిద పద్మ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 11 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పద్మ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఒక సామాన్యుడు కాక విప్లవకారుడుగా భారతదేశంలోనే సామాజిక మానవత్వం అంటరానితనం కులక్షేత్ర కోసం పోరాడిన వ్యక్తి అని స్త్రీలకు విద్యా వంటి అంశాలపై ఆయన చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, వార్డు సభ్యులు గ్యార దేవరాజు రెడ్డి మల్ల రాజనర్సు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసెల చంద్రం అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్ ఎమ్మార్పీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శనిగారపు నరేష్, దళిత నాయకులు నిశాంత్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల నేతన్న అద్భుత సృష్టి బంగారం, వెండితో వినూత్న చీర

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 11 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా చేనేత కళా రత్న అవార్డు గ్రహీత. చేనేత కళాకారుడు నల్ల విజయ్ మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. కేవలం రెండు గ్రాముల బంగారం, రెండు గ్రాముల వెండితో ఆకర్షణీయమైన చీరను రూపొందించి అందరినీ ఆకట్టుకున్నారు. సుమారు 25 రోజుల పాటు శ్రమించి, ఐదున్నర మీటర్ల పొడవు, 48 ఇంచుల వెడల్పుతో ఈ ప్రత్యేక చీరను నేసారు. హైదరాబాద్ వ్యాపారవేత్త చెన్నారావు ఆదేశాల మేరకు రూపొందించిన ఈ చీరను మన సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్ ) ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నల్ల విజయ్ మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని కల్పించిన కేటీఆర్కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న ప్రయోగాలు చేస్తానని చెప్పారు. సుమారు రూ.85 వేల వ్యయంతో రూపొందిన ఈ చీర సిరిసిల్ల నేతన్నల ప్రతిభను మరోసారి ప్రపంచానికి చాటిందని పలువురు వ్యక్తులను మంత్రముగ్ధుల్ని చేసిందని నల్ల విజయిని అభినందించారు.

# చలో గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ముదిరాజ్ సంఘం నాయకులు
# ముందస్తుగా అల్లాదుర్గం ముదిరాజ్ సంఘం నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

మేకార్తి దినపత్రిక

ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలంలోని అల్లాదుర్గం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ముదిరాజుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో అల్లాదుర్గం మండల ముదిరాజ్ నాయకులను అల్లాదుర్గం పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ముదిరాజ్ చలో గాంధీ భవన్ ముట్టడికి వెళ్లకుండా ముందస్తు శుక్రవారం ఉదయం ముదిరాజ్ సంఘాల నాయకులను ఇంటివద్ద అల్లాదుర్గం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు జరుగుతున్నటువంటి అరెస్టులను ముదిరాజులను రాజకీయంగా, సంఘాల పరంగా అనగదొక్కాలని




చూస్తే,ముదిరాజ్ జాతి కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం. ముదిరాజులను ముందస్తు అరెస్టు చేయడం పిరికిపంద చర్య, ఇలాంటి అరెస్టులతో ముదిరాజుల ఉద్యమాన్ని ఆపలేరు అన్నారు. ముదిరాజులు అంటే అంత భయం ఉన్నప్పుడు ప్రభుత్వం బీసీ డి నుండి బీసీఏలోకి మార్చి తాము ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకోని ముదిరాజులకు మేలు చేసేల చూడాలని కోరుచున్నాము. అల్లాదుర్గం పోలీసులు అరెస్టు చేసిన వారిలో కన కంటి భూమయ్య (అల్లాదుర్గం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు), బాధనే బేతయ్య (మండల ప్రధాన కార్యదర్శి), మురడి రాములు (అల్లాదుర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు.), కొన్నాళ్ల బుచ్చయ్య (ఉపాధ్యక్షులు), దొంత లక్ష్మయ్య ముదిరాజ్ సంఘం( గౌరవ అధ్యక్షులు ), ముదిరాజ్ సంఘం నాయకులు బోయిని సత్తయ్య, కళాయి శ్రీనివాస్, మురాడి చిన్న రాములు, బోయిని బాగయ్య, కాటి లక్ష్మణ్, బోయని బేతయ్య తదితరులు ఉన్నారు.

# విద్యా అనే ఆయుధంతో వెలుగులు నింపిన మహాత్మ జ్యోతిరావు పూలే..

**– బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**

మేకార్తి,దినపత్రిక ఏప్రిల్ 11:



అట్టడుగు వర్గాల జీవితాల్లో విద్య అనే ఆయుధంతో మహాత్మ జ్యోతిరావు పూలే వెలుగులు నింపారని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కొనియాడారు. పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం సైనిక్పురి చౌరస్తాలో పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణిచివేతకు గురవుతున్న వర్గాల సాధికారత కోసం మహిళా విద్య కోసం జీవితాన్ని ధారబోసిన మహోన్నత వ్యక్తి మాత్మ జ్యోతిరావు పూలే దంపతులని అన్నారు. సమాజానికి విద్య నేర్పిన పూలే జయంతిని గ్రామం మండలం జిల్లా రాష్ట్రవ్యాప్తంగా జయంతి ఉత్సవాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో నెక్లెస్ రోడ్ లో జ్యోతి బాపూలే సావిత్రిబాయి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశరాజ్ మల్లేష్, తాటికొండ శ్రీనివాస్, నర్సింగ్ రావు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఘనంగా వార్షిక దినోత్సవం

**– ముఖ్య అతిథులుగా హాజరైన చైర్మన్ కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ చిట్టిబాబు**

మేకార్తి దినపత్రిక

ఆందోల్ నియోజకవర్గం లోని జోగిపేట మున్సిపాలిటీలో స్థానికని నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేట యందు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.పి .రమేష్ సార్ గారి అధ్యక్షతన 2025-26 విద్యా సంవత్సరానికి గాను వార్షిక దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా అందోల్ జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి గౌరవ అతిథులుగా వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) అందోల్ జోగిపేట మున్సిపాలిటీ కమిషనర్ ఏ.రవీందర్ సార్ గారు, మొదటి వార్డ్ కౌన్సిలర్ జి.అరుణ్ కుమార్ గారు, రావడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పలు రకాల క్రీడలు మరియు కల్చరల్ ఆక్టివిటీస్ పెట్టడం జరిగింది, ఈ క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ ,విశిష్ట మరియు గౌరవ అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్.సిహెచ్. శ్రీకాంత్ సార్ స్పోర్ట్స్ మరియు ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. జి.పండరి సార్ వృక్ష శాస్త్ర విభాగం అధ్యాపకురాలు ఆర్. స్వర్ణలత మేడం ,



గ్రంథాలయ విభాగం అధ్యాపకురాలు ఏం .సంధ్యా మేడం ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం

**జీజీహెచ్ లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ – 11 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి శనివారం ప్రారంభించారు. అలాగే డెడికేటెడ్ సెమీ ఐసీయూ వార్డును ప్రారంభించి.. అక్కడ అందించే సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ లో ప్రారంభించామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కోర్టు నిర్మాణ పనుల పరిశీలన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవన పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. పనుల పురోగతి పై ఆరా తీసి.. ఆర్ అండ్ బీ అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఆర్ ఎంఓ డాక్టర్ సంతోష్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, ఆర్ అండ్ బీ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఝరాసంగం వెళ్లే దారిలో దిశానిర్దేశం: కొత్తగా సైన్ బోర్డు ఏర్పాటు

మేకార్తి దినపత్రిక

సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఝరాసంగం మండలానికి వెళ్లే దారి విషయంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు తెరపడింది. వనంపల్లి గ్రామం మీదుగా ఝరాసంగానికి వెళ్లే దారి సరిగ్గా తెలియక, ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు మరియు వాహనదారులు తరచూ అయోమయానికి గురవుతూ ఉండేవారు.చాలా కాలంగా ఈ మార్గంలో సరైన సూచిక బోర్డులు లేకపోవడం వల్ల ప్రయాణికులు తప్పు దారిలో వెళ్లడం లేదా స్థానికులను అడిగి తెలుసుకోవాల్సి వచ్చేది. ఈ సమస్యను గుర్తించిన స్థానిక ప్రజా




ప్రతినిధులు తక్షణమే స్పందించారు. వనంపల్లి గ్రామ సర్పంచ్ మల్లన్న పటేల్ ఆధ్వర్యంలో ఈ సమస్యకు పరిష్కారం లభించింది.గురువారం రోజున ఝరాసంగం వైపు వెళ్లే మార్గాన్ని స్పష్టంగా సూచిస్తూ ఒక దిశానిర్దేశక బోర్డును ఏర్పాటు చేశారు.పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక యువకులు ఉత్సాహంగా పాల్గొని, బోర్డును అమర్చడంలో సహకరించారు.ప్రయాణికులకు వెసులుబాటు:?ఈ బోర్డు ఏర్పాటు చేయడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఎవరినీ అడగాల్సిన అవసరం లేకుండానే, వనంపల్లి మీదుగా ఝరాసంగం వెళ్లే వారు సులభంగా తమ గమ్యాన్ని చేరుకోవచ్చు. స్థానికంగా చిన్నదైనప్పటికీ, ప్రయాణికులకు ఇది ఎంతో మేలు చేకూర్చే పనని గ్రామస్తులు కొనియాడారు.

# విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికుల నిరసనలు: ప్రధాన డిమాండ్లు

మేకార్తి దినపత్రిక

జహీరాబాద్ ప్రాంతంలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ నిరవధిక సమ్మెకు దిగారు. ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు స్థానిక డివిజన్ పరిధిలోని ఐదు మండలాల కార్మికులు ఏకమై, స్థానిక ట్రాన్స్కో డివిజన్ కార్యాలయం ఎదుట తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీవీవీఈయూ జేఏసీ కన్వీనర్ ఆంధ్రా సంతోష్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన కింది డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంస్థలోని కార్మికులందరికీ ఒకే రకమైన నిరూప నిబంధనలు అమలు చేయాలి.ఉద్యోగ క్రమబద్ధీకరణ: కార్మికుల విద్యార్హతలను బట్టి వారిని 'ఛార్జిమెన్'లుగా గుర్తించి, శాశ్వత ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలి.సర్వీస్ రూల్స్: ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ను కార్మికులందరికీ వర్తింపజేయాలి.

ూ=జ అమలు: 2026 పీఆర్సీ (ూ=జ) ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం: పీస్ రేట్ కార్మికులకు జీవో ప్రకారం కనీస వేతనాన్ని చెల్లించాలి.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ప్రశాంత్, షాదుల, కృష్ణ, రాజప్ప, జైపాల్, రాజకుమార్, మొగులప్ప, రాజు మరియు సంగమేశ్వర్ తదితరులు పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. తమ డిమాండ్లు



నెరవేరే వరకు పోరాటం ఆపబోమని వారు స్పష్టం చేశారు.

# 25 కిలోల బియ్యం వితరణ దాత మందాడి రేఖ వెంకన్న

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 11 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల గూడెం గ్రామం లో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ కు మందాడి రేఖ ఒ వెంకన్న గారి కూతురు వైష్ణవి పుట్టిన రోజు సందర్భంగా 25 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది మరింత దాతలు ముందుకు రావాలని కోరుతూ ఫౌండేషన్ తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు. మరియు నెలనెల 500 రూపాయలు ఫౌండేషన్ ఖర్చులకు ఇస్తానని చెప్పడం జరిగింది వారికి ఎల్లప్పుడు ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు

# బొప్పన్‌పల్లి పాఠశాలలో ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు





మేకార్తి దినపత్రిక

ఝరాసంగం మండల పరిధిలోని బొప్పన్‌పల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రస్థానంలో కీలక ఘట్టమైన గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని పై తరగతులకు వెళున్న విద్యార్థులకు పట్టాలను, జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులు గ్రాడ్యుయేషన్ గౌన్లు, టోపీలు ధరించి సందడి చేశారు.ప్రధానోపాధ్యాయురాలి సందేశం: ఈ సందర్భంగా హెచ్.ఎం మంజుల మాట్లాడుతూ.. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రాథమిక విద్యే పునాది అని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఆకాంక్షించారు.గ్రామస్తుల భాగస్వామ్యం: ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.పట్టాల ప్రధానోత్సవం అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమృత్ ఉపసర్పంచ్ రాములు మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ షకీల్ మాజీ సర్పంచ్ బాలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ పోతురాజు దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 11 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాంరెడ్డిపల్లె గ్రామంలో శ్రీ పోచమ్మ, పోతురాజు దేవతల విగ్ర ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహోత్సవానికి సంబంధించి ప్రత్యేక ఆహ్వాన పత్రికను విడుదల చేసి, గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులను పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానించారు.ఏప్రిల్ 10, 2026 నుండి ఏప్రిల్ 12, 2026 వరకు మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు, దేవతారాధనలు, ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఏప్రిల్ 11, 2026న గ్రామ దేవతలకు సంప్రదాయ రీతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ శాంతి, సస్యశ్యామలత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల భక్తులు కూడా హాజరుకావాలని నిర్వాహకులు కోరుతున్నారు.ముగింపు రోజు ఏప్రిల్ 12న దేవతల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, అనంతరం తీర్థప్రసాదం, అన్నదానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులకు మహాప్రసాదం పంపిణీ చేయబడుతుంది.ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ, గ్రామ పెద్దలు, యువకులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు.

# కేటీపీస్ ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలి లేదంటే బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం

- బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్
- సమ్మెకు మద్దతు తెలిపిన బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్
- బీ ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్, కేటీఆర్, వద్దిరాజు రవిచంద్ర, దృష్టికి ఆర్టిజన్ సమస్యను తీసుకెళ్తాంలి
- బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆర్టిజన్లుగా గుర్తింపు
- ఆర్టీషన్లకు అండగా ఉంటాం అధికారుల బెదిరింపులకు భయపడకుండా పోరాడుదాం పాల్వంచ గడ్డ పోరాటాల గడ్డ వనమా రాఘవేందర్



మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం కార్పొరేషన్ పాల్వంచ కేటీపీస్ ఆర్టిజన్ ఉద్యోగులు గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్నటువంటి సమ్మెకు బీ ఆర్ ఎస్ పార్టీ తరపున మద్దతు తెలియజేయడం జరిగింది, సమ్మె చేస్తున్నటువంటి ప్రాంగణ స్థలానికి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు వెళ్లి తమ యొక్క మద్దతు తెలిపారు, కార్యక్రమంలో భాగంగా బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, మాట్లాడుతూ ఆర్టిజన్ నిర్వహిస్తున్న సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ తరపున పూర్తి మద్దతు తెలుపుతున్నామని ఆర్టిజన్స్ అడుగుతున్నటువంటి హక్కులను వారికి ఇవ్వాలని ఎంప్లాయ్ కి ఏవైతే హక్కులు ఉంటాయో తక్షణమే ఆర్టిజన్స్ కు వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కొద్ది రోజులుగా సమ్మె జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం కేటీపీస్ అధికారులు పట్టించుకోవట్లేదని ప్రభుత్వంలో భాగమైనటువంటి ఆర్టిజెన్స్ ను పట్టించుకోకపోవడం సమస్యలు పరిష్కరించకుండా విధుల్లోకి చేరాలని నోటీసులు జారీ చేయడం చాలా బాధాకరమని అన్నారు, ఏది ఏమైనా ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు అండగా ఉంటామని అధికారుల బెదిరింపులకు భయపడకుండా పోరాడాలని పాల్వంచ గడ్డ పోరాటాల గడ్డ అని గుర్తు చేశారు, అంతేకాకుండా బీ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలోనే కాంట్రాక్ట్ కార్మికులకు ఆర్టిజన్ ఉద్యోగులుగా గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు అనంతరం ఆర్టిజన్ కార్మికుల సమ్మె ప్రాంగణ స్థలం వద్ద మంచినీరు వంటి సదుపాయాల సహాయార్థం పదివేల రూపాయలు (10000), సహాయం అందించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మల్లెల రవిచంద్ర, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, ముత్యాల ప్రవీణ్, మరియు బీ ఆర్ ఎస్ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్, 7వ డివిజన్ బీ ఆర్ ఎస్ కార్పొరేటర్ సింధు తపస్వి, 39వ డివిజన్ కార్పొరేటర్ గోవాడ గుణచరిత,32వ డివిజన్ బి ఆర్ ఎస్ కార్పొరేటర్ గుగులోత్ రాంబాబు, బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్, కాల్వ ప్రకాష్, దాసరి నాగేశ్వరరావు, మార్గం గురవయ్య, ఆనంద్, సురేష్, నారికట్ల శేఖర్, ఆదినారాయణ, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం మైనారిటీ ఖబ్రస్తాన్ స్థల ప్రొసీడింగ్ కాపీని ముస్లిం కమిటీ సభ్యులకు అందించిన

- మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్



మే కార్తి దినపత్రిక ఏప్రిల్ 11 ఎల్లారెడ్డిపేట

ముస్లిం మైనార్టీ ఖబ్రస్తాన్ స్థల ప్రొసీడింగ్ పంపిణీ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ముస్లిం కులస్తుల ఖబ్రస్తాన్ నిండిపోవడంతో ముస్లింలు మృతిచెందగా ఇబ్బందులు ఎదురవుతున్నందున ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించుకోగా అధికారులు సర్వే నిర్వహించి శనివారం మార్కెట్ కమిటి చైర్పర్సన్ సాబేరా బేగం ప్రొసీడింగ్ కాపీని ముస్లిం కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా సాబేరా బేగం మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 800/పి లో దాదాపు 6 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా అందులో నుండి ఒక ఎకరం భూమి ఖబ్రస్థాన్ కు కేటాయించడం జరిగిందన్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ ఈ1/766/2025, జూన్ 9వ తేదీన ప్రొసీడ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక తహసిల్దార్ ఆ స్థలానికి వెళ్లి సర్వే నిర్వహించి హద్దులు కేటాయించి ముస్లిం కమిటీకి అప్పగించడం జరిగింది. ఖబ్రాస్తాన్ మంజూరు చేయించిన, అప్పటి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కాంగ్రెస్ సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మండల తహసిల్దార్ సుజాత, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ కు ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం కమిటీ అధ్యక్షులు షాదుల్లా, గ్రామ అధ్యక్షులు జహంగీర్, అయుబ్, ఉపాధ్యక్షులు లాల్ మహమ్మద్, ఫోటో స్టూడియో షాదుల్, ముస్తాక్, లతీఫ్, రఫీక్, ఎస్ఎస్ తాజ్, బ్యాంకు రఫిక్, మోయిస్, షకీల్, మజీద్ లో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం వేడుకలు మెడికల్ క్యాంప్ నిర్వహణ..

మేకార్తి దినపత్రిక

కామారెడ్డిలో ఎన్జీవోస్ కాలనీలో గల ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలలో ఆయుర్వేద హోమియోపతి యునాని వైద్య శిబిరంను 14వ వార్డ్ కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత ప్రారంభించారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ చేపట్టి ఉచితంగా మందులు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ మరియు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వరంగల్ ఆదేశానుసారము ఈనెల 10వ తేదీన శుక్రవారం నాడు హోమియోపతి, ఆయుష్ డే నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు, కీళ్ల వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, చర్మవ్యాధులు మధుమేహము, అర్షమోల, బ్లడ్ ప్రెషర్ మొదలగు దీర్ఘకాలిక అన్ని రకములైన వ్యాధులకు వైద్యులచే పరీక్షించి ఉచితంగా జరిపారు. ఆయుర్వేద, హోమియో, యునాని మందులు అందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవీందర్ గౌడ్, డాక్టర్ వెంకటేశ్వర్లు (ఆయుర్వేదం), డాక్టర్ మాలికా జునైడి .(హోమియోపతి ), వైద్యురాలు నహిదా తరుణ్ణం (ఆయుర్వేదం) డాక్టర్ విజయ (యునాని)డాక్టర్ దేవయ్య (ప్రకృతి వైద్యం ) కిషోర్ (ఫార్మసిస్ట్).జ్యోత్స్న(ఫార్మా)సుమలత; రాజన్న, సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల పరిశీలన

మేకార్తి దినపత్రిక , ఏప్రిల్ -11 వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన అన్నదాన సత్రం పనులు కొనసాగుతుండగా, శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, ఆలయ ఇంచార్జి ఈవో అంజనారెడ్డి, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మీ శేషా రెడ్డి గారు

- ఈ కార్యక్రమంలో ఏపీఎం రుక్మిణి తాసిల్దార్ మల్లయ్య ఇన్చార్జి ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు



మేకార్తి దినపత్రిక

ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ మండలం లోని సీతానగర్, రాంపూర్, కాయిదాము పల్లి, గడి పెద్దాపూర్, అల్లాదుర్గ్ గ్రామాలలో, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించరు మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి గారు మాట్లాడుతూ వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం క్వింటాలుకు 2389 రూపాయలు సాధారణ వారి దానం రకానికి 2,369 రూపాయలు మద్దతు ధర కల్పించడం జరిగిందని వరి ధాన్యం రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మే మోసపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు రైతు నియమ నిబంధనలను అనుసరించే తగిన ధ్రువ పాత్రలు సమర్పించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపిఎం రుక్మిణి మేడం , తహసిల్దార్ మల్లయ్య, ఇంచార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో రాజేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, ఏఈఓ నవీన్, పంచాయతీ కార్యదర్శి అనిత, సర్పంచూలు శశిధర్ రెడ్డి, విరన్న, హరికృష్ణ, రేణుక,స్వమ్య,గోపాల్ రెడ్డి,శోభ, రమ్య బుమరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ సుభాష్ రావ్, జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ బాలకిషన్,అంజ గౌడ్, మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సాయిబాబా,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ మహేష్,షోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్,సత్య నరాయన,అభి లాస్ రెడ్డి, రోషన్, సిద్ధు, బాలరాజ్, రఘురం రెడ్డి,సురేష్ గౌడ్,శ్రీను,హనుమయ్య, నవీన్, రమేష్,రవి, సాయిలు, కుమ్మరి సాయిలు బేతయ్య, సంగమేష్,ఉప సర్పంచ్ సాయిలు,సీసీలు,ఐకెపి సెంటర్ నిర్వాహకులు,మహిళా సంఘం అధ్యక్షురాలు నాయకులు కార్యకర్తలు పాలు గోన్నారు

# సింగర్ మంగ్లీపై కేసు నమోదు

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ ప్రతినిధి



తన దగ్గర రూ.10 కోట్లు తీసుకుని మోసం చేసిందని, అడిగితే శవం కూడా దొరకకుండా చేస్తానని మంగ్లీ బెదిరించిందని పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసిన అడ్వకేట్ సుబ్బారావు దాదాపు 150 మందిని మోసం చేశారని, డైక్టర్ వేణు ఉడుగుల, మంగ్లీ సోదరుడు కూడా ఈ కుట్రలో భాగమని ఆరోపిస్తున్న బాధితుడు తనకు ప్రాణ హాని ఉందని బాధితుడు ఫిర్యాదు చేయడంతో, దీమీ 351(2), 352 సెక్షన్ల ప్రకారం మంగ్లీ, వేణు ఉడుగుల, మంగ్లీ సోదరుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ ఏ. డి.ఇ వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు

మేకార్తి దినపత్రిక

పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో వేడుకలు కాంగ్రెస్ నాయకులు, రిటైర్డ్ ఏ. డి. ఇ వై వెంకటేశ్వరరావు (వై.వి) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత పాల్వంచలోని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు వై.వి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు ఆయన సతీమణి 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలా దేవి దంపతులు పాల్గొని వై. వి. కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా పూల దండతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలె జానకిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతివర్ధన్, వాసుమల్ల సుందర్ రావు, సయ్యద్ యాకుబ్, షేక్ ఖాజామియా, షేక్ కరీం, సందు ప్రభాకర్, కటుకూరి శేఖర్ బాబూ, బూసి శ్రీను, షేక్ భాషా, బండారు తేజ, యాటా నాని, బానోత్ రాము నాయక్, రామిశెట్టి బాబూ రావు, బండి నాగరాజు, రౌతు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# రీల్స్ చేయడం బ్యాన్




మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ ప్రతినిధి

సోషల్ మీడియాలో రీల్స్ పై కీలక నిర్ణయం తీసుకున్న ఢిల్లీ సర్కార్ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల వేళల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది రీల్స్ లేదా లఘు వీడియోలను రూపొందించడాన్ని నిషేధిస్తూ నిర్ణయం

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com